RNI-APTEL/2013/48347

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్

Editor :
S.NAGESWARAO
(Jeevan)

A.K.C.Colony, Church Road,
Malkapuram Police Station Backside,
Visakhapatnam, Andhra Pradesh, INDIA.
E-mail : rcf2011mnm@gmail.com. | ✆ : +91-9396235152.

Published from : VISAKHAPATNAM | సంపుటి : 12 | సంచిక : 6 | ఎడిటర్ : ఎస్.నాగేశ్వరరావు (జీవన్) | 2022 జూన్ | పేజీలు : 4 | వెల : అమూల్యం.



చిన్న పాలా!

బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు

భాగం - 5

మిగతా భాగం 3 వ పేజిలో...

జె.సి.హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు మరియు శ్రేయోభిలాషులకు

13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

13వ YEARS ANNIVERSARY 2009-2022

JESUS COMFORT HOME JC HOME TRUST

దేవుని మహా కృప ద్వారా 2009 జూన్, 14 న ప్రారంభించబడిన జె.సి.హోమ్ & బేతేల్ చర్చ్ పరిచర్యలు నేటికి అనగా 2022 నాటికి సుమారు 14 రకాల పరిచర్యలుగా విస్తరింపజేసి ప్రభువునకు మహిమకరముగా జరిగిస్తున్న దేవునికి కృతజ్ఞతలు. మీలో కొందరు మీ విలువైన సహాయ సహకారాలు అందించి పరిచర్యాభివృద్ధికై సహాయపడినందుకు వందనస్థులం.

ఆశ్రమములోని అనాధ
మరియు పేద పిల్లలు

ఎ.కె.సి.కాలని, మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక.
✆ 8885183338, 8885283338, 8885383338.

మీ కుటుంబములో అలాగే మీ స్నేహితుల, బంధువుల ఇంట్లో జరిగే పుట్టినరోజు, పెళ్ళిరోజు, పదవీ విరమణ వంటి ఏ శుభసందర్భములోనైనా పిల్లలకు ఆ రోజు స్నాక్స్, భోజనం లేదా మీకు నచ్చిన రీతిలో నిత్యావసర వస్తువులు ఉదా :- రైస్, ఆయిల్, కూరగాయలు వంటివి అందించి ప్రోత్సహించుటకు స్వాగతం పలుకుతుంది "జె.సి.హోమ్"

2022 2021 2020 2019 2018 2017 2016 2015 2014 2013 2012 2011 2010 2009 (జూన్ 14న ప్రారంభం)



Happy Birthday

వచ్చే జూలై 2న మన రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి ఆధ్యాత్మిక మాసపత్రిక ఎడిటర్ మా డాడి జీవన్ గారు నూతన సంవత్సరము అనే దయాకిరీటాన్ని పొందబోవుచున్నారు. గనుక దయచేసి మీ వ్యక్తిగత కుటుంబ సంఘ ప్రార్థనలో జ్ఞాపకము చేసుకొనగలరని మనవి.

- మీ జాయ్‌సీ.

50 ఏళ్ళ చరిత్ర కలిగిన చర్చిని అన్యాయముగా కూల్చేసారు.

తెలంగాణ, న్యూస్ లింక్ : 50 ఏళ్ళుగా తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, హుజూర్‌నగర్ ప్రాంతములో 50 ఏళ్ళుగా ఈ సంఘ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పాస్టర్. హానోక్ గారు బేతెస్థ ప్రార్థనా మందిరం అనే పేరుతో ఈ చర్చిను రిజిస్ట్రేషన్ చేయించారు. భూమి పట్టా ఉంది. క్రమం తప్పకుండా ఇంటి పన్ను, కరెంటు బిల్లులు కడుతున్నారు. ఈ చర్చికు ఆనుకొని సేవకుని యొక్క ఇల్లు కూడా ఉంది. హుజూర్‌నగర్ పరిసర ప్రాంతాలలో ఈ సంఘం ద్వారా విస్తారమైన పరిచర్య జరుగుతుంది. దైవజనులు హానోకు గారు గత ఏడాది పరలోక పిలుపును అందుకున్నారు. ఆయన కుమారుడు పీటర్ గారు ఇప్పుడు ఈ సంఘాన్ని నడిపిస్తున్నారు.

అయితే ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణం జరిపించాలనే ఆలోచనతో ప్రస్తుత టి.ఆర్.ఎస్ ప్రభుత్వం చెప్పాపెట్టకుండా కేవలం 5 రోజులు మాత్రమే అవకాశమిచ్చి ఆ నిర్మాణాన్ని ఖాళీ చేయాలని చెప్పడం జరిగింది. అయితే 5 రోజులు సమయముంది కదా అని పీటర్ గారు, సంఘ పెద్దలు, క్రైస్తవ న్యాయవాదుల హైకోర్టుకు వెళ్ళి, స్టే ఆర్డర్ తెచ్చుకునే పనిలో ఉండగా, ఈ సంగతి ప్రభుత్వానికి తెలిసి, స్థానిక పార్టీ ఎమ్.ఎల్.ఏ 5 రోజులు ఇచ్చిన సమయాన్ని ప్రక్కన పెట్టి ఒక్కరోజు వ్యవధిలోనే అప్పటికప్పుడు 26-మే-2022 తేదిన ఈ మందిరాన్ని అన్యాయంగా కూల్చేసారు. సంఘ సభ్యుల ఆర్తనాదాలతో ఎంత ఏడ్చి విలపించుకున్న రోదించినా ఏమాత్రం పట్టించుకోకుండా ఇంచుమించు 100-120 మంది పోలీసుల సమక్షంలోనే ఈ చర్చిని అందరు చూస్తుండగానే కూల్చేసారు.

చర్చి నిర్మాణం కూల్చేస్తున్న దృశ్యం చూసి విలపిస్తున్న సంఘస్తులు

గమనిక :- క్రైస్తవులారా ఇలాంటి సంఘటనలు మన కళ్ళముందే ఎన్నో జరుగుతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితులను చూస్తూ ఊరుకోకుండా మొదట భారము కలిగి ప్రార్థించి, అవసరమైతే ఆ పరిస్థితులను ఎదుర్కొనుటకు రోషం కలిగి నిలబడాల్సిన సమయం దగ్గర పడింది. కనుక ఇది మాది కాదులే అని నిర్లక్ష్యం చేస్తే, ఈ రోజు ఈ చర్చి, రేపు మరొక చర్చి, ఆ పై మీ చర్చి అయితే ఏమిటి పరిస్థితి ?. ఒక్కసారి ఆలోచించి మేలుకోండి క్రైస్తవులారా!.

200 మంది సేవకులకు సహాయ కార్యక్రమము

అమ్మ ప్రథమ జ్ఞాపకార్థ కూడిక

విశాఖ న్యూస్ లింక్ : 2022 మే 6న **అమ్మ ప్రథమ జ్ఞాపకార్థ కూడిక** సందర్భముగా 200 మంది సేవకులకు సహాయ కార్యక్రమము ఘనముగా జరిగింది. ఈ కార్యక్రమములో సేవకులకు సహాయమందించుటకు దీవెనమ్మ గారి చిన్న కుమారుడు ఎడిటర్ గారి తమ్ముడు ఈశ్వర్ (మోజెస్) గారు, ఆయన పని చేస్తున్న కంపెని నిత్యావసర వస్తువులు సుమారు 1500 రూ॥ విలువ చేసే వాటిని కుటుంబ సభ్యులందరి సమక్షములో సేవకులకు అందించి, సేవకుల దీవెనలను కోరుకున్నారు. ఈ కార్యక్రమములో దైవజనులు సామ్యూల్ పాల్ గారు వాక్య పరిచర్య ద్వారా సేవకులను బలపరచి ప్రోత్సహించారు. కార్యక్రమమును ఎడిటర్ జీవన్ గారి ఆధ్వర్యములో జరిగించబడింది.

– మిగతా భాగం 2వ పేజిలో

తండ్రులకు, ఆత్మీయ తండ్రులకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు

19-జూన్-2022

కుమారులు, కుమార్తెలకు మనవి

మీ తండ్రిని లేక ఆత్మీయతండ్రిని ఫాదర్స్ డే సంధర్భముగా హ్యాపీ ఫాదర్స్ డే అని విష్ చేసి, వీలైతే సన్మానించి సంతోషింపజేయుటకు పూనుకొనగలరని మనవి.

Happy Fathers Day

ఎడిటర్

జె.సి.హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు మరియు శ్రేయోభిలాషులకు 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఎడిటోరియల్ EDITORIAL ఎడిటోరియల్

ముగ్గురు తండ్రులు అయితే ఎవరు ? అసలైన తండ్రి ?

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి పాఠకులకు, ప్రకటనదారులకు వందనములతో వ్రాయునది, మానవులమైన మనము మూడు రకాల తండ్రుల ప్రేమను చూస్తాము. 3 రకాల తండ్రులా? అని ఆశ్చర్యపోతున్నారా? అవునండి మీరు చదివింది నిజమే. సందేహమా? అయితే చదవండి మీకే తెలుస్తుంది.

ప్రధమ తండ్రి : మొదట మానవునికి తెలిసే ప్రధమ తండ్రి కన్న తండ్రి. ఈ తండ్రి బిడ్డను చిన్ననాటి నుండి కష్టపడి పెంచి తన కంటే కూడా ప్రయోజకుడిగా చేయడానికి ఎంతటి కష్టానికైనా వెనుకడుగు వేయనివాడు.

రెండవ తండ్రి : మొదట తండ్రి కష్టపడి శరీరపరముగా పెంచి ఈ భూమి మీదనున్నంత కాలము ఉన్నతముగా తీర్చి దిద్దుటకు సహాయపడితే, ఈ రెండవ తండ్రి మాత్రము ఆత్మీయ తండ్రిగా ఉంటూ, ఆత్మీయముగా వారిని కని, ఆత్మీయ మార్గములో నడిపించి, ఆత్మ సంబంధమైన ఫలాలు పొందేటట్లు, ఆత్మీయ బిడ్డలైన వారి అభివృద్ధికై అహర్నిశలు ప్రయాసపడేవాడే ఆత్మీయ తండ్రి.

అంతేగాక ఈ భూమి మీద నున్నంతకాలము తన ఆత్మీయ బిడ్డలు ఏ విధమైన పాపములో, శాపములో పడిపోకుండా పరిశుద్ధముగా జీవించాలని అహోరాత్రులు ప్రార్ధించుచూ, అలుపెరగక, ఆఖరి శ్వాస వరకు ఆత్మీయ మార్గములో (దైవ మార్గములో) నడిపించి అత్యుత్తమమైన పరలోక రాజ్యవారసులుగా తీర్చిదిద్దుటకు నిరంతరం ప్రయాసపడేవాడే ఆత్మీయ తండ్రి (పాస్టర్).

మూడవ రకపు తండ్రి : మూడవ రకపు తండ్రిగా పరిచయమవుతారు గాని **ఈయనే అసలైన తండ్రి.** అదెలా అని ఆలోచిస్తున్నారా? వాస్తవానికి శరీర సంబంధమైన తండ్రి, ఆత్మ సంబంధమైన తండ్రి కూడా ఈ తండ్రి వలన కల్గినవారే.

ఇంతకీ ఎవరు ఆ తండ్రి ? ఆయనే పరమ తండ్రి. సర్వసృష్టికర్త. సర్వమానవాళి జన్మకు కారకుడు తండ్రియైన దేవుడు.

> "...**నేను మీకు తండ్రినైయుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు**"
>
> **- 2 కొరింథీ॥ 6:18.**

మానవుడు ఎంతటి గొప్పవాడైనప్పటికిని పరమ తండ్రియొక్క అనుగ్రహము లేకుండా ఈ భూమి మీదకి రాలేడు. పరమ **తండ్రియైన దేవుడు** ప్రతి మానవుని తల్లి గర్భమందు పిండముగా రూపించకముందే ఎరిగియున్నవాడే పరమతండ్రి.

పరమ తండ్రి సహాయము లేకుండా మిగతా తండ్రులు ఎంత ప్రయాసపడినా వృధా ప్రయాసేనని చెప్పడములో ఏ మాత్రము సందేహపడనక్కరలేదని స్పష్టముగా తెలుస్తుంది.

> **"ఆకాశమందైనను భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయననుండి సమస్తమును కలిగెను."**
>
> **- 1 కొరింథీ॥ 8:6.**

Happy
Father's
Day

ఎడిటర్

200 మంది సేవకులకు సహాయ కార్యక్రమము

- మొదటి పేజి తరువాయి భాగం

మోజెస్(ఈశ్వర్) గారు మాట్లాడుతూ అమ్మా ఫౌండేషన్ ద్వారా నా తల్లి పేరిట వచ్చే సంవత్సరము 5 లక్షల రూపాయలతో సహాయ మందించునట్లు ప్రార్ధించమని కోరడమైనది. రానున్న కాలమందు ఇంకను అనేకమంది సేవకులకు సహాయము అందించునట్లు మీ వ్యక్తిగత కుటుంబ సంఘ ప్రార్ధనలలో జ్ఞాపకము చేసుకొనగలరని మనవి.


అమ్మ ప్రధమ జ్ఞాపకార్ధ కూడిక
సందర్భముగా

అమ్మ ప్రధమ జ్ఞాపకార్ధ కూడిక
సందర్భముగా
200 మంది సేవకులకు

అమ్మ ఫౌండేషన్

ద్వారా చర్చి నిర్మాణములకై సహాయము పొందుకుంటున్న
ఇస్సాకు గారు, సత్యానందం గారు, సామ్యూల్ గారు

Zeta
dent ASSURE

సేవకులు పొందుకుంటున్న సామాగ్రి సెట్

కృతజ్ఞతలతో మోజెస్ గారు

వాక్యమందిస్తున్న సామ్యూల్ పాల్ గారు

కృతజ్ఞతలతో ఎడిటర్ జీవన్ గారు

ప్రధమ జ్ఞాపకార్ధ కూడిక

విశాఖ న్యూస్ లింక్ : మే 5 : మల్కాపురం బేతేల్ చర్చ్ నందు కుటుంబికులు, బంధువులు, స్నేహితులు, విశ్వాసులు మరియు అమ్మ అభిమానులతో ప్రధమ జ్ఞాపకార్ధ కూడిక ఆదరణకరముగా జరిగింది. ఈ కార్యక్రమములో పలువురు సేవకులు పాల్గొని ఆదరణ మాటలు తెలియజేయడమైనది. అలాగే అమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రధమముగా 7గురు సేవకులకు నిత్యావసర వస్తువులను అందించడమైనది.

అమ్మ ప్రధమ జ్ఞాపకార్ధ కూడిక

సహాయము పొందుకుంటున్న సేవకులు

ఫోటో ఆవిష్కరణలో పాల్గొన్న కుటుంబికులు

పాల్గొన్న సేవకులు మరియు విశ్వాసులు


HAPPY
Father's Day
★★★
JOYCEE
JESSY
JERMYSON
The righteous man walks in his integrity;
His children are blessed after him.
- Proverbs 20:7.
Pastor
JEEVAN
HIS CHILDREN
JCHOME CHILDREN
VISAKHAPATNAM
AMMA ORPHANAGE HOME CHILDREN
ORISSA
BETHEL CHURCH BELIEVER'S
VISAKHAPATNAM

ప్రతికూల పరిస్థితుల్లో కూడా ప్రభువుకి మహిమకరముగా జరిగిన యేసయ్య రాకడ సువార్త సభలు

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి ఆధ్యాత్మిక మాస పత్రిక
12వ వార్షికోత్సవ సందర్భముగా
BETHEL

విశాఖ న్యూస్ లింక్ : మల్కాపురం సమీప ఎ.కె.సి.కాలని నందు **మే 8,9,10** వ తేదీలలో ఘనముగా జరిగియున్నాయి. **మొదటి రోజు** దైవజనులు **భోగి శాంతారావు గారు**, **2వ రోజు మరియు 3వ రోజు దైవజనులు జోషఫె గారు**, వారి సాక్ష్యములతో పాటు అధ్భుతమైన వాక్యమును అందించి ప్రభువుని మహిమపరచి, ప్రజలను ఆలోచింప జేసే రీతిలో వాక్యాన్ని అందించారు. **హెవెన్లీ కల్చర్ టీమ్** వారు స్తుతి ఆరాధనను నడిపించారు. చుట్టుప్రక్కల ప్రాంతాల వారు సభలలో పాల్గొని వాక్యము చేత బలపరచడి, ప్రభువును మహిమపరిచారు. 2వ రోజు, 3వ రోజు వర్షం & కరెంటు అంతరాయం కలిగించగా, అత్యాశక్తితో బేతేల్ సంఘ విశ్వాసులు మరియు దైవజనులు ప్రార్ధించగా అద్భుతంగా వర్షం ఆగి, తుఫాను నిమ్మళించబడి, యేసయ్య రాకడ సువార్తను అనేకమందికి ప్రకటింపబడింది. ఆ అద్భుతాన్ని గమనించిన అన్యజనాంగము యేసు ప్రభువు గొప్ప దేవుడని మాట్లాడుకుంటున్నారు, దేవుని స్తుతించారు.

నిరీక్షణ గలవారలారా, రెండంతలుగా మీకు మేలు చేసెదనని నేడు నేను మీకు తెలియజేయుచున్నాను. - జెకర్యా 9:12

నిరీక్షణ హోమ్ నీడ్స్
Nireekshana
HOME NEEDS
Fans, Home Appliances, Coolers also available.
SOLAR SYSTEMS
FANS & LIGHTS, MOTORS, PANELS AVAILABE
1st Floor, Beside MRF Tyres, Near Indian Oil Petrol Bunk,
Main Road, Vepagunta, Visakhapatnam-530047.
Cell : 9014133119, 9063355699.
Email : nireekshanasolarsystems2022@gmail.com

జె.సి.హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు మరియు శ్రేయోభిలాషులకు 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


మా ఆత్మీయ తండ్రి గారికి
హ్యాపీ ఫాధర్స్ డే
శుభాకాంక్షలు
బిషప్ పిల్లి పీటర్ గారు & భారతి గారు

బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు

చిన్న పాలా!

1వ పేజి మిగతా భాగం...

భాగం - 5

(గత సంచిక తరువాయి భాగం)

అధ్యాయము - 3

“చదువువాడు పరుగెత్తుచు చదువ వీలగునట్లు ఆ దర్శన విషయమును పలకమీద స్పష్టముగా వ్రాయుము. ఆ దర్శన విషయము నిర్ణయకాలమున జరుగును”. - హబక్కూకు 2:2

ఎర్నెస్ట్ పాల్ 13వ ఏట ఒక శనివారం గుడిలో ప్రార్థనలో ఉండగా, ఒక దర్శనము చూచి తన జీవితమును ప్రభువు సేవకు సమర్పించారు. దర్శనములో “ఒక దేవదూత తన యొద్దకు వచ్చుట చూచాడు. ఇంకను తేరి చూడగా ఆమె చనిపోయిన తన సోదరి కమలగా గుర్తించాడు. ఆమె దగ్గరకు వచ్చి ఎర్నెస్ట్ చేయి పట్టుకొని నరకమునకు తీసికొని వెళ్ళింది. అక్కడ భీకరంగా మండుచున్న అగ్నిగుండం, దానిలో భీభత్సంగా కేకలువేస్తూ, బాధతో విలవిలలాడుచున్న మనుష్యులను చూచి భయపడ్డాడు. కమల అతనితో “నరకములో నున్న వారంతా యేసుక్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించని వారు, వారు యేసుప్రభువును అంగీకరించిన యెడల పరలోకంలో యేసుతో సంతోషముగా సదాకాలం జీవిస్తారు” అని చెప్పింది.

“అయ్యో! మరి యేసుప్రభువు గురించి వారికి తెలీదా?”

“వారికి ఎవరూ చెప్పలేదు. నీవు వెళ్ళి ప్రభువును గురించి చెప్పి, ఇంకా అనేకులు నరకానికి వెళ్ళకుండా చెయ్యి!”

“నేనా?” అని ఆశ్చర్యంగా అడిగాను.

‘‘అవును నీవే! దేవుడు నీకీవని అప్పగించాడు, నీవు వెళ్ళి సువార్త ప్రకటించు!”

“సరే అలాగే చేస్తాను” అని అక్కకు వాగ్ధానం చేసాను.

ఈ దర్శనం చూచిన తరువాత ఎర్నెస్ట్‌లో యేసుప్రభువును గూర్చి ఇతరులకు చెప్పాలనే తహతహ కలిగింది. ఏమి చెప్పాలో సరిగా తెలియక పోయినా, అతని హృదయం యేసు ప్రభువు రక్షకుడు, నరకమునుండి తప్పిస్తాడు, పశ్చాత్తాపపడవలెను అనే మాటలతో మండింది. తండ్రితో కలిసి చాలచోట్లకు మీటింగులకు వెళ్ళి కూటాల కొరకు పనులు చేసాడు. చిన్ననాటి నుండి మీటింగులకు డ్రమ్ము, కిరసనాయిలు లైట్లు మోయడం అలవాటే. అయితే ఇప్పుడు తండ్రి కొన్నిసార్లు వాక్యము చదువుట, సాక్ష్యం చెప్పుటకు ప్రోత్సహించాడు. ఆలాగు చిన్న చిన్న అవకాశాలను సద్వినియోగపర్చుకొంటూ సేవలో సహకరించాలని సంతోషించేవాడు.

ప్రార్థన సమావేశాలలో వచ్చిన ప్రవచనాలు ఎర్నెస్ట్‌లో విశ్వాసం పెంచాయి. తన జీవితము పట్ల దేవునికి గొప్ప ప్రణాళిక ఉందని గుర్తించాడు. ఒకరోజు మీటింగులో తండ్రి సుదర్శన్ జోసెఫ్ గారి ద్వారా దేవుడు మాట్లాడాడు. **“నా చిన్న పౌలా నిన్ను ప్రపంచ దేశాలలో నా సాక్షిగా వాడుకొంటాను”** అని ప్రవచనం వచ్చింది. ఆ రోజుల్లో భారతదేశంలో చిన్న పాకలో పేదరికములోనున్న ఎర్నెస్ట్ “ఇదెలా సాక్ష్యం” అనుకొన్నాడు. కాని తల్లి మిరియాం ఆ ప్రవచనాన్ని హృదయంలో భద్రపరచుకొని దాని నెరవేర్పుటకై పట్టుదలతో ప్రార్థించసాగింది. ఆ ప్రవచనాలు వాక్కు ఎర్నెస్ట్ పిన్న వయస్సులోనే విశ్వాస బీజమును నాటినవి. ప్రభువుకు సాక్షిగా జీవించాలని తీర్మానించుకొన్నాడు. అప్పుడే పరిశుద్ధాత్మతో నింపబడి వాక్యమును బోధించుట మొదలుపెట్టాడు. చిన్న వయస్సులోనే దేవుని పని కొరకు గొప్ప వాంఛ, ఆత్మల రక్షణ కొరకు గొప్ప భారము కలిగి, గోజాడుట నేర్చుకొన్నాడు. పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుటలో సంతోషించేవాడు. ఇహలోక ఆశలుపోయి ఆత్మల రక్షణ కొరకు ప్రార్థించాడు.

అయితే సంవత్సరాలు గడిచినకొలది ఎర్నెస్ట్‌లో మార్పు వచ్చింది. తండ్రివలె స్వంత ఇష్టమును నెరవేర్చుకొనుట ఎర్నెస్ట్ స్వభావము. దేనినైన, ఎటువంటి కష్టాలు సంభవించినా దానిని సాధించాలి అనే పట్టుదల ఉండేది. అది సాధించడానికి ఎన్ని ఆటంకాలున్నా, ఎన్ని కష్టాలున్నా వెనకాడేవాడు కాదు. పెరిగిన కొలది చాలామంది స్నేహితులు దొరికారు. స్నేహితుల ప్రోద్బలముతో సినిమాలు, సరదాలకు సమయం వెచ్చించాడు. తల్లిదండ్రులు ఇటువంటి వాటికి దూరముగా ఉండాలని నేర్పినా, అవి త్రోసిపుచ్చి స్నేహితులతో తిరిగాడు. ఎర్నెస్ట్‌లో మార్పు వచ్చింది. ఒక వైపు తల్లిదండ్రులు, గుడి, క్రమ శిక్షణతో కూడిన జీవితము. మరొకవైపు తోటి స్నేహితులు చూపించుచున్న లోకాశలు. పెంతెకోస్తు వారిని, వారి పేదరికమును స్నేహితులు హేళన చేస్తుంటే చాల బాధపడేవాడు. ఎందుకు పేదవాడిగా స్నేహితులతో అవమాన పర్చబడాలి? సమాజములో పేరు ప్రతిష్టలు పొందాలి. 18వ ఏట హైస్కూలు ముగిసింది. అప్పుడు ఆ రెండు అభిప్రాయాల మధ్య యుద్ధం రేగింది. స్నేహితులు పాస్టర్లను హీనంగా చూచి ఎగతాళి చేయడం, అవమానించడం చూస్తూ, వారిని ఆటంకపర్చలేకపోయేవాడు. క్రమంగా స్నేహితులతో ఏకీభవించాడు. తానెన్నడు పాస్టరు కాగూడదని నిర్ణయం చేసికొన్నాడు. ఒక లాయరుగాని, డాక్టరు గాని కావాలని నిర్ణయించుకొన్నాడు.

తండ్రికి ఎర్నెస్ట్‌లో మార్పు బాధ కలిగించింది. పెద్దకుమారుడు జాన్ అప్పుడే బైబిల్ కాలేజీ విద్య ముగించి వచ్చాడు. కనుక కుటుంబములో ఒక కుమారుడు పాస్టరుగా పని చేస్తాడు అని తండ్రికి నచ్చచెప్పి తన పిలుపును, బాల్యంలో తన సమర్పణను మరచి కాలేజీలో చేరడానికి తండ్రిని బలవంతంగా ఒప్పించాడు. అంతటితో కోరిక నెరవేరిందనుకొన్నాడు. 1956లో హైస్కూలు విద్యను ముగించుకొని నర్సాపూర్ కాలేజీలో అడ్మిషన్ సంపాదించాడు.

అయితే అందుకు గొప్ప ఆటంకం వచ్చింది. తమ ఏర్పాట్లను చెదరగొట్టుటకు తల్లి మిరియాం దేవుడు ఏర్పరచిన బెత్తము.

“నా తలంపులు మీ తలంపులు వంటివి కావు”.

అధ్యాయము - 4

“నేను వచ్చువరకు చదువుటయందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము”.
- 1 తిమోతి 4:13.

తల్లి మిరియాం, ఎర్నెస్ట్ కాలేజీలో చేరబోతున్నాడని విన్నప్పుడు ఆమెలో ఆత్మీయ రోషం పొంగింది. అవకాశం కొరకు ఎదురు చూచి కుమారుని గద్దించింది. ‘చిన్నోడా! నీ జీవితం దేవుని సేవకు అంకితం చేయబడింది కదా! ఇప్పుడు ఈ రకమైన చదువుతో సేవ ఎలా చేద్దామనుకొంటున్నావు?’’ అని సూటిగా ప్రశ్నించింది. తండ్రికి చెప్పిన సాకులే చెప్పాడు. సమాజములో పేరు ప్రతిష్టలు ఎంత ప్రాముఖ్యమో, ఉన్నత విద్య, మంచి ఉద్యోగము ఎంత అవసరమో చెప్పాడు. మిరియాం ఓపికతో అంతా విన్నాక కుమారుని కళ్ళల్లోకి చూస్తూ స్థిరంగా “బైబిల్ కాలేజీకి వెళ్ళి! అదే నీవు వెళ్ళవలసిన చోటు. దేవుని సేవ చేయుటయే మన కర్తవ్యం. దానికంటే వేరే ఉద్యోగం నీవు చేయుట దేవునికి ఇష్టమైన పని కాదు” అని గట్టిగా ఆజ్ఞాపించింది.

ఇక ఆమెతో వాదించి, ఒప్పించడానికి ధైర్యము చాలలేదు.

ఎర్నెస్ట్ మనసు మారిందా?...
ఎర్నెస్ట్ తల్లి కుమారుని మార్పు కోసం ప్రార్థిస్తూనే ఉంది?
తరువాత ఏమి జరిగిందో తెలుసుకొనుటకు తప్పక చదవండి

తరువాయి భాగం వచ్చే సంచికలో...

MIRIAM
CHILDREN’S HOME
(only for Girls) ఆడపిల్లలకు మాత్రమే
పూర్తిగా తల్లిదండ్రులు లేని (లేక)
తల్లిగాని తండ్రిగాని లేని ఆడపిల్లలను ఈ హోమ్‌లో చేర్పించి
వారికి బంగారు భవిష్యత్‌ను అందించుటకు ఇప్పుడే సంప్రదించండి...
MOSES : ✆ 8897097772.
Bishop Ernest P.Komanapalli Campus, Manna Church,
Srinagar, GAJUWAKA, VISAKHAPATNAM.

మాకు జన్మనిచ్చి జీవితాన్ని పంచిన మా కన్న తండ్రి

నూకరాజు

(అబ్రాహాము పాల్) గారికి

హ్యాపి ఫాధర్స్ డే శుభాకాంక్షలు

పెద్ద కుమార్తె : సత్యవతి
చిన్న కుమార్తె : కుమారి

పెద్ద కుమారుడు : జీవన్
చిన్న కుమారుడు : మోజెస్

ఈ రోజే చెయ్యగలరా ?

ఈ మంచి పని

నిజముగా తల్లిదండ్రులు లేని పిల్లలు / తల్లి గాని, తండ్రి గాని లేని పిల్లలు మీకు తెలిసియుంటే అలాంటి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, చక్కని క్రమశిక్షణతో కూడిన బంగారు భవిష్యత్తును అందించుటకై ఈ రోజే **జె.సి.హోమ్** లో చేర్పించి, ఈ మంచి పని చేయుటకు ఈరోజే పూనుకొనగలరా ???

ఎ.కె.సి.కాలని, మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, విశాఖపట్నం.

☎ 8885283338, 8885383338

నాకు ఆత్మీయ జన్మనిచ్చి ఆత్మీయంగా బలపరచి,
బాప్తీస్మము ద్వారా దేవుని కుమారుడగునట్లు
నన్ను ఆత్మీయంగా నడిపించిన

నా ఆత్మీయ తండ్రి

డా॥ ఎమ్. **దేవదాస్** అయ్య గారికి

హ్యాపి ఫాధర్స్ డే

- జీవన్

దైవజనులు సామ్యూల్ పాల్ అయ్యగార్కి

అభిషేక దినోత్సవ శుభాకాంక్షలు

ప్రభువు ఉచిత కృప ద్వారా
18-జూన్-2004 వ తేదిన
పరిశుద్ధాత్మ దేవుని అభిషేకము చేత
అభిషేకించబడి అనేకమంది సేవకులకు,
సంఘాలకు మరియు విశ్వాసులకు
ఆశీర్వాదకరముగా జీవిస్తున్న మీరు
మునుపటి కంటే అధికమైన అభిషేకముతో
ముందున్న ఉత్తమ సేవా జీవితంలో
మీరు పరిశుద్ధాత్మ అభిషేకము చేత మండుచూ
అనేకులను మండించే వారిగా
అడుగులు ముందుకు సాగిపోవాలని ఆశిస్తూ...

దైవజనులు
ఎస్. సామ్యూల్ పాల్ గారు

మీ బేతేల్ చర్చ్, జె.సి.హోమ్ ఆత్మీయ బిడ్డలు & ఎడిటర్

పరలోక పరిశుద్ధాత్మ పరిచర్యలు
విశాఖపట్నం.

అమ్మ వృద్ధుల ఆశ్రమములో చేర్పించండి

వృద్ధులకు ఆదరణ కలిగించేందుకు

గమనిక పూర్తిగా ఉచితం.

AMMA OLDAGE HOME

అయినవారందరిని కోల్పోయి, కొందరైతే అందరూ ఉండి కూడా ఏ ఒక్కరి ప్రేమను, ఆదరణను నోచుకోక అనాధలుగా నిస్సహాయులుగా ఉన్న వృద్ధులు మీ సమీపములో నున్నయెడల అట్టివారికి ఆదరణ కలిగించుటకై పుట్టిన **అమ్మ వృద్ధుల ఆశ్రమము** లో చేర్పించి ఒక మంచి పని చేయుటకై ఇప్పుడే సంప్రదించగలరా ?

✆ 6281083642, 6309529089

నీ సంపాదన అంతయు యిచ్చి బుద్ధి సంపాదించుకొనుము.
దాని గొప్ప చేసినయెడల అది నిన్ను హెచ్చించును. - సామె॥ 4:7-8

టైమింగ్స్
ఉ॥ 10.45 - రా॥ 8

బైబిల్ బుక్ షోరూమ్

BIBLE BOOK SHOWROOM OLD GAJUWAKA

— క్రైస్తవులకు అవసరమైన అన్ని రకముల వస్తువులు లభించును —

- అన్ని రకాల భాషల బైబిల్స్
- పెద్ద అచ్చు
- తెలుగు – ఇంగ్లీష్
- డబుల్ కలర్
- కటింగ్
- కొరియా బైబిల్స్
- చిల్డ్రన్ బైబిల్స్

క్యాలెండర్స్

2023

బుక్ చేసుకున్నవారికి ప్రతి నెలా ద్రాక్షారసం బాటిల్ ఉచితం.

FREE

చిన్న సైజులో పెద్ద అచ్చు బైబిల్ అందుబాటులో

- వాల్ ఫ్రేమ్ (A3 / A4)
- వాల్ ఫ్రేమ్ (పెద్దది / 12x4)

- ద్రాక్షారసం బాటిల్
- ద్రాక్షారసం ట్రే
- ద్రాక్షారసం గ్లాసులు (స్టీల్ & ప్లాస్టిక్)
- బ్రెడ్ పాకెట్స్, బౌల్స్
- వైన్ గ్లాసెస్

క్రాస్ పోడియం

పోడియం విత్ ఆఫరింగ్ బాక్స్

- కీచైన్స్
- స్కార్ఫ్స్
- బుక్స్, సాంగ్స్ బుక్స్
- చరిత్ర గ్రంధాలు
- కాంగోస్, బ్యాంగోస్
- గంట గంటకు వాక్యము చెప్పే గడియారములు
- వాక్యముతో బెడ్ ల్యాంప్స్, లైటింగ్ పెన్స్,
- డప్పు / రౌండ్ / హ్యాండ్ కంజర్లు
- వాక్యము చెప్పే కాలింగ్ బెల్స్ ఇంకా మరెన్నో వెరైటీస్ కోసం **విచ్చేయండి ఈ రోజే.**

పోడియం మీకు కావలసిన మోడల్‌లో ఆర్డర్ పై చేయబడును.

ఈ షోరూమ్ జె.సి.హోమ్ లో అనాధ పేద పిల్లల విద్య, పోషణార్ధమై నడిపించబడుచున్నది.

ఈ షోరూమ్ నందు మీరు కొనడం వలన పరోక్షంగా పిల్లలకు సహాయపడుచున్నారు. కావున ఈరోజే ఈ షోరూమ్ దర్శించుటకు మీకు స్వాగతం.

✆ 888 528 3338
888 538 3338

Printed, Published , Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital, Heaven way Road,
Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Cell : 9396235152
Printing : RATNA OFFSET PRINTERS.